



ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు పరిశీలన

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కృష్ణాయపాలెంలో జగనన్న కాలనీలో శంకుస్థాపన మహోత్సవం, వెంకటపాలెంలో ఇళ్లపాందిన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి సంబంధించిన అనుమతిపత్రాలు అందజేసే కార్యక్రమాన్ని సోమవారం జరగనుండడంతో మెప్మా పీడీ వెంకటరావు వివిధ శాఖ అధికారులతోను, మెప్మా సిబ్బందితో ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొత్తం సీఆర్‌డీఏ పరిధిలో 53 వేల మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో ఇంటి నిర్మాణ పత్రాలతో పాటు ఇంటి పాస్‌బుక్‌లు అందజేయడం, ఇంటి నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనుండడంతో లబ్ధిదారులు, ప్రజలు భారీగా తరలి వస్తున్నారు. వారందరిని ఆయా ప్రాంతాల నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సుల్లో సభాస్థలికి తీసుకువెళ్లి మళ్లీ తీసుకువచ్చి ఇక్కడ దించాలని, బస్సు ఎక్కిన దగ్గర నుంచి వారికి తాగునీరు, అల్పాహారం అందజేయడం, ఇతర సహాయాలను సైతం అందించడానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రతి బస్సుకు ఒక ఇన్‌ఛార్జి ఉండాలని, బస్సులు బయలుదేరే ముందు వాటర్ ప్యాకెట్లు, అల్పాహారం అన్నీ బస్సులో ఏర్పాటు చేసిన తరువాత మాత్రమే ఇక్కడి నుంచి పంపించాలని ఆయన సూచించారు. డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, డీఈ కృష్ణారెడ్డి, ఆర్‌ఓ మురళి, మెప్మా సీఎంఎం పావని తదితరులు పాల్గొన్నారు.


వలంటీర్ల టీ షర్ట్‌లను చూపిస్తున్న మెప్మా పీడీ వెంకటరావు, డీసీ బిక్కిరెడ్డి శివారెడ్డి

కార్పొరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం..

తాడేపల్లిరూరల్: సోమవారం జరగనున్న ముఖ్యమంత్రి సభకు వచ్చే లబ్ధిదారులకు ఉదయం అల్పాహారం అందించేందుకు మంగళగిరి–తాడేపల్లి నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా తాడేపల్లి పట్టణ పరిధిలో 12 వేల మందికి, మంగళగిరి పట్టణ పరిధిలో 12 వేల మందికి అల్పాహారం తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి మాట్లాడుతూ ఎంటీఎంసీ కమిషనర్ శారదాదేవి ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలో సీఎం సభకు వెళ్లే లబ్ధిదారులకు, ప్రజలకు సుమారు 24 వేల మందికి అల్పాహారాన్ని సిద్ధం చేస్తున్నామని, అప్పటికప్పుడు తయారు చేయడం సాధ్యం కాదు కాబట్టి ముందుగానే సాంప్రదాయబద్ధంగా చింతపండుతో పులిహార చేయిస్తున్నామని, వచ్చిన ప్రతి లబ్ధిదారుడికి ప్రత్యేకమైన బాక్స్‌లో ప్యాక్‌చేసి వాటర్ బాటిల్‌తో పాటు సచివాలయాల వారీగా బస్సుల్లో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో కార్పొరేషన్ డీఈ కృష్ణారెడ్డి, ఆర్‌ఓ మురళి, ఏఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు, సిబ్బందికి ప్రత్యేక డ్రస్ కోడ్..

తాడేపల్లిరూరల్: నేడు మంగళగిరి రూరల్‌పరిధిలోని కృష్ణాయపాలెంలో, తుళ్లూరు మండలం వెంకటపాలెంలో జరగనున్న జగనన్న కాలనీల్లో శంకుస్థాపన మహోత్సవానికి, సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విచ్చేయనుండడంతో ఎంటీఎంసీ అధికారులు నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా సభకు హాజరయ్యే లబ్ధిదారులతో పాటు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొననుండడంతో కమిషనర్ శారదాదేవి ఆదేశాల మేరకు ఎంటీఎంసీ ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక డ్రస్ కోడ్ ఏర్పాటు చేశారు. ఆదివారం తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా పీడీ వెంకటరావు, డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డిలు టీషర్ట్‌లను పరిశీలించి ఆయా ప్రాంతాల్లోని సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు అందజేశారు. ఈ సందర్భంగా బిక్కిరెడ్డి శివారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభకు వేలాది మంది లబ్ధిదారులతో పాటు లక్షలాది మంది ప్రజలు తరలి వస్తున్నారని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కార్పొరేషన్ సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అన్ని ఏర్పాటు చేస్తున్నారని, సభా స్థలి వద్దకు వచ్చే వారికి తాగునీరు, అల్పాహారం అందజేసేందుకు వలంటీర్లకు ప్రత్యేక డ్రస్ కోడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఈ కృష్ణారెడ్డి, ఆర్‌ఓ మురళి, ఏఈ కిషోర్, మెప్మా సీఎంఎం పావని, మెప్మా సీఓలు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా అంజుమన్ ఎన్నికలు


ఓటు హక్కు వినియోగించుకుంటున్న అంజుమన్ సభ్యులు

మంగళగిరి: నగరంలోని అంజుమన్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. నగరంలోని సీకే హైస్కూల్‌లో అంజుమన్ నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఎన్నికల అధికారి అస్గర్ అలీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 5 గంటలకు ముగిశాయి. మొత్తం 2874 ఓట్లకు గానూ తొమ్మిది పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో సాధారణ సభ్యులకు 7 బూత్‌లు, జీవిత సభ్యత్వం కలిగిన ఓటర్లకు 2 బూత్‌లను ఏర్పాటు చేశారు. ఆయా బూత్‌లల్లో 2751 ఓట్లు పోలయ్యాయి. అంజుమన్ నూతన కమిటీ కొరకు నాలుగు ప్యానల్స్ పోటీ చేశాయి. ముస్లిం యువతరం, ముస్లిం ఫ్రంట్, ముస్లిం యువసేన, ఇస్లామిక్ ఫ్రంట్ నుంచి 36 మంది పోటీ చేయగా ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ చేశారు. ఎన్నికల సందర్భంగా పట్టణ సీఐ బి.అంకమ్మరావు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ వాయిదా పడటంతో బ్యాలెట్ బాక్సులను అంజుమన్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపర్చి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు సీకే ఉన్నత పాఠశాలలో కౌంటింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి అస్గర్ అలీ తెలిపారు.

హీలీ ఫ్రీక్వెన్సీ థెరపీతో ఎన్నో లాభాలు

ఫ్రీక్వెన్సీ థెరపిస్ట్ డాక్టర్ రవి నారాయణ


హీలీ ఫ్రీక్వెన్సీ థెరపీ లాభాలను వివరిస్తున్న డాక్టర్ రవి నారాయణ

తాడేపల్లిరూరల్: ఎలాంటి మందులు, సైడ్ ఎఫెక్ట్స్ లేని హీలీ ఫ్రీక్వెన్సీ థెరపీ అన్ని రకాల శారీరక, మానసిక అనారోగ్యాలకు చక్కటి పరిష్కామని ఫ్రీక్వెన్సీ థెరపిస్ట్ డాక్టర్ రవి నారాయణ అన్నారు. ఆదివారం తాడేపల్లిలోని మానస సరోవర ధ్యాన ఆశ్రమంలో ధ్యాన ఆశ్రమ నిర్వాహకులు కళ్లం రామిరెడ్డి ఆధ్వర్యంలో హీలీ ఫ్రీక్వెన్సీ థెరపీ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలోని ఏ అవయవం పనిచేయకపోతే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో సవివరంగా వివరిస్తూ శరీరంలోని అనేక రకాల సమస్యలకు జర్మనీ టెక్నాలజీతో ఏర్పాటుచేసిన హీలీ ఫ్రీక్వెన్సీ థెరపీతో పూర్తిగా నయమవుతుందని వివరించారు. విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి 400 మంది పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నందుకే అరెస్టులు

తెనాలి: ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నందుకు కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్, అమరుల బంధుమిత్రుల సంఘం నేత కందుల శిరీషను అరెస్ట్ చేయటం హేయమైన చర్యగా ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను అణచటంలో భాగంగా తీసుకొచ్చిన ఉపా, ఎన్‌ఐఏలను రద్దుచేయాలన్నారు. న్యాయవాది జీఎస్ నాగేశ్వరరావు, ఏఐఎస్‌సీఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి అందే శ్యాం, రాష్ట్ర కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావు, కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ ఆదివారం స్థానిక కమిటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విజయవాడ సింగ్‌నగర్‌లో దుడ్డు ప్రభాకర్‌ను, ప్రకాశం జిల్లా అలకూరపాడులో కందుల శిరీషను ఎన్‌ఐఏ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. ఏ కేసులో, ఎక్కడకు తీసుకెళుతున్నారో కనీసం కుటుంబసభ్యులకు చెప్పకుండా బలవంతంగా వారిని నంబరు లేని కారులో తరలించటం చట్టవిరుద్ధమన్నారు. 25 ఏళ్లుగా కుల నిర్మూలన పోరాట సమితిలో చట్టబద్ధంగా దళిత, పీడిత కులాల హక్కుల కోసం పోరాడుతున్న ప్రభాకర్‌కు మావోయిస్టులకు సంబంధాలు అంటగట్టడం సరికాదన్నారు. కొమరిగిరి చిన్నమ్మాయి, నాంచారమ్మ, పాట్లూరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్ షబీనాకు ఆర్థిక సాయం


షేక్ షబీనాకు నగదు అందజేస్తున్న అర్చనారెడ్డి

తెనాలి: కేరళలో జరిగిన ఆసియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలను కైవసం చేసుకున్న స్థానిక పవర్ లిఫ్టర్ షేక్ షబీనాకు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎంఎం జ్యూయలర్స్ వద్ద ఆదివారం నగదును షబీనాకు అందించారు. రొమేనియా దేశంలో జరగనున్న వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్లేందుకు ఆర్థిక సాయం చేసినట్టు క్లబ్ సభ్యులు చెప్పారు. అదేవిధంగా బాలికా సాధికారత కార్యక్రమం కింద ఎనిమిది మంది విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ కె.అర్చనరెడ్డి, బన్సాలి మణీదేవి, క్లబ్ అధ్యక్షుడు పావులూరి రాంబాబు, విశిష్ట అతిథిగా క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ, క్లబ్ సభ్యులు రమేష్ కుమార్ జైన్, నరేష్‌కుమార్ జైన్, డాక్టర్ రవీంద్ర, ఈదర వెంకట పూర్ణచంద్, చేతన్‌రాజ్ కొఠారి, వీరవల్లి శ్రీధర్, బత్తుల బుజ్జి, ప్రవీణ్ కాకుమాను, కృష్ణచైతన్య, కుర్రా శ్రీనివాసరావు, బన్సాలి జస్వంత్‌కుమార్, బన్సాలి గౌతమ్‌కుమార్, దిల్‌కుష్, మన్‌కుష్ పాల్గొన్నారు.

ఆడిట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆడిట్ శాఖ అధ్యక్షుడు సీహెచ్ శ్రీధర్

మంగళగిరి: రాష్ట్ర ఆడిట్ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని రాష్ట్ర ఆడిట్ శాఖ అధ్యక్షుడు సీహెచ్ శ్రీధర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఆడిట్ శాఖలో అనేక మార్పులు తీసుకువచ్చి అందరూ ఐక్యకార్యాచరణ కమిటీగా ఏర్పడి ముఖ్యమైన అంశాలను పరిష్కరించేదిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆడిట్ సిబ్బంది అనేక సంవత్సరాలుగా కంప్యూటర్లు, స్కానర్లు, సాంకేతిక సామగ్రి లేని సమస్యను గుర్తించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆడిట్ ప్రక్రియ కొత్త పుంతలు తొక్కుతూ ముందడుగు వేసి దేవాలయాల ఎకౌంట్లపై ఆడిట్ విధానాన్ని తొలగించే పరిస్థితి నుంచి రాష్ట్రంలోని 6ఏ దేవాలయాల్లో ముందస్తు ఆడిట్ విధానాన్ని ప్రభుత్వ అనుమతితో తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా ప్రభుత్వానికి సకాలంలో చెల్లింపు, ఇతర చట్టబద్ధత చెల్లింపులు, వార్షిక ఎకౌంట్ తనిఖీల్లో పారదర్శకత తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ అధికారులతో చర్చించి రాష్ట్రంలోని 126 మున్సిపాలిటీల్లో విజయవంతంగా ప్రీ ఆడిట్ విధానం తీసుకువచ్చామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సుధాకర్‌రెడ్డి, ఏపీఎన్‌జీఓస్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ కృష్ణారావు, ఆడిట్ అధికారులు కృష్ణ మోహన్, సూర్య భాస్కర్, వి.శ్రీనివాస్, మధుబాబులతో పాటు పలువురు ఆడిటర్లు పాల్గొన్నారు.

మణిపూర్ బాధితులకు సంఘీభావంగా శాంతిర్యాలీ


కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్స్ అసోసియేషన్, ఐక్యవేదిక సభ్యులు

మంగళగిరి: మణిపూర్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అరికట్టాలని కోరుతూ ఆదివారం రాత్రి మంగళగిరి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్, ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి బయలు దేరి గౌతమ బుద్ధా రోడ్ మీదుగా రాజీవ్ గృహకల్ప రోడ్డు, తిరిగి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు ఆర్‌వై దాస్, పి.తిమోతి, కేకే రవికుమార్, కె.చిన్న భూషణం, ఏపీఎస్ మణి, కె.కరుణానిధి, వి.జాన్ లూయిస్, ఎస్సీ ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్స్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, ఎం.సుధీర్, బోయేజ్, బెల్లంకొండ శివాజీ రాజు, మల్లవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన...

మణిపూర్ మారణహోమాన్ని నిరసిస్తూ పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆదివారం నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మోదీ, అమిత్‌షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య మాట్లాడుతూ ఏ రాజ్యాంగం ప్రకారం మోదీ, అమిత్‌షాలు ఎన్నికయ్యారో అదే రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా పాలన ఉందన్నారు. ఇలాగే కొనసాగితే మోదీ, అమిత్‌షా 2024లో ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారమే ధ్యేయంగా అనేక రాష్ట్రాల్లో మత కల్లోలాలు రేపుతూ వివిధ రాష్ట్రాల్లోని వివిధ తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. ఒక మతానికి సంబంధించిన ప్రజలపై దాడులకు తెగబడుతూ హతమార్చడం జరుగుతుందని, ప్రజల మధ్య ఆంతర్యాలను తొలగించాల్సిన హోంమంత్రి అమిత్‌షా నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పూర్తిగా వైఫల్యం చెందిన మోదీ, అమిత్‌షాలు రాజీనామా చేయడంతో పాటు మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు జాలాది నవీన్, ఇంటూరి గోపి, జాలాది చైతన్య, గుమ్మా మణికంఠ, శ్రీకాంత్, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): మణిపూర్ మహిళలపై జరుగుతున్న హింసను ఆపాలని కోరుతూ దుగ్గిరాల గ్యాస్ కంపెనీ నుంచి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపేందుకు ప్రధాని మోదీ పూనుకోవాలని అన్నారు. హింసను అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ ముఖ్యమంత్రి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో ఐద్వా మండల అధ్యక్షులు స్వర్ణ గౌరి, జెట్టిబాలరాజు, నాయకులు వై.స్టాలిన్, వై. బ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


తాడేపల్లిలో ...

మణిపూర్‌లో జరుగుతున్న హింసకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం తాడేపల్లి పట్టణ పరధిలో నేతాజీ సెంటర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత మూడు నెలలుగా రెండు తెగల మధ్య జరిగిన ఘర్షణలో సుమారు 150 మంది మృతి చెందారని, మహిళలను వివస్త్రలను చేసి రోడ్డుపై బహిరంగంగా ఊరేగించడం దుర్మార్గమని అన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.గిరిజ, అధ్యక్షులు దొంతిరెడ్డి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

తెనాలిఅర్బన్: పట్టణంలోని 15వ వార్డు దశరథ రామయ్య వీధిలో నివశించే పిల్లుట్ల కృష్ణకుమారి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. వైఎస్సార్ బీమా కింద ఆమె భర్త లక్ష్మీనారాయణకు ఆదివారం రూ.10వేలు నగదును వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో సూరుపుల వెంకట్రావు, ఆర్‌పీ వాసిరెడ్డి కల్యాణి పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాగరాజు, శేఖర్

తెనాలిఅర్బన్: ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 26న రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంఘ నాయకులు గంగిశెట్టి నాగరాజు, రావూరి శేఖర్ పేర్కొన్నారు. తెనాలిలోని విద్యుత్‌శాఖ కార్యాలయ సమీపంలో ఆదివారం సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలోని ఎంబీవీకే ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు సదస్సు జరుగుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర నాగరాజు, కె.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మెల్‌కొండకు పోటెత్తిన భక్తులు



ఫిరంగిపురం: మండలకేంద్రం ఫిరంగిపురంలోని కార్మెల్ కొండపై వెలసిన కార్మెల్ మాతను దర్శించుకునేందుకు పలుప్రాంతాలనుంచి భక్తులు ఆదివారం తరలివచ్చారు. ఉదయాన్నే బస్సులు, రైళ్లలో పొద్దుటూరు, కర్నూలు, ఆదోని, మార్కాపురం ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చారు. కొండదిగువ భాగంలో ఏర్పాటు చేసిన కార్మెల్ మాత స్వరూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించారు. మెట్ల మార్గంద్వారా కొండ ఎక్కి తలనీలాలు సమర్పించి కొవ్వొత్తులు వెలిగించి, కొబ్బరికాయలు కొట్టి మాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

వృద్ధ మహిళలకు నిత్యావసర సరుకులు



మంగళగిరి: కార్పొరేషన్ పరిధిలోని పలువురు వృద్ధ మహిళలకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) నిత్యావసర సరుకులను అందజేశారు. కార్పొరేషన్ పరిధి ఆత్మకూరుకు చెందిన పెనుమూలి మంగమ్మ, జాలాది విజయకుమారి, పిచ్చమ్మ, చెంచమ్మ అనే వృద్ధ మహిళలు పని చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. వారి దీన పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే ఆదివారం రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. పార్టీ నాయకులు బొమ్ము సాంబిరెడ్డి, జాలాది నాగేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే మైనార్టీలకు భరోసా



తాడేపల్లిరూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ముస్లిం మైనార్టీలకు భరోసా అని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. ఆదివారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ మతాలకు విరుద్ధంగా ఉన్న యూనిఫాం సివిల్ కోడ్ (యూసీపీ) పై రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు తమ మనసుల్లో అభద్రతా భావానికి గురవుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మత పెద్దలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి, భరోసా ఇచ్చారని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ అంశంపై ప్రస్తుతం 22వ లా కమిషన్ వివిధ మత సంస్థలతో సహా అన్ని వర్గాల నుంచి జూలై నెలాఖరులోపు తమ అభిప్రాయాన్ని ఇవ్వలసిందిగా ప్రకటించిందని అన్నారు.

అన్నమయ్య సంకీర్తనలపై ఉచిత శిక్షణ

తెనాలి: పట్టణానికి చెందిన అన్నమయ్య సంకీర్తన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి బుధ, ఆదివారాల్లో చిన్నారులకు అన్నమయ్య సంకీర్తనపై ఉచిత శిక్షణనిస్తున్నట్టు సేవా సమితి కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు, అందె బాలచంద్రమౌళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలోని మండపం నందు ప్రముఖ గాయని కొండపి వసుంధర శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. అందె తన్మయి, వి.పూర్ణనరసింహం, ఎం.రూపశ్రీ, నంబూరు వినతి, ఎం.అర్చనతో సహా ఇప్పటికే 18 మంది చిన్నారులు సంకీర్తనలు నేర్చుకుంటున్నారనీ, కేవలం అన్నమయ్య సంకీర్తనల ప్రచారం కోసమే ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. సంకీర్తనలను చక్కగా గానం చేసినవారిని ఏటా తిరుమలకు దర్శనార్థం తీసుకువెళ్తున్నట్లు వివరించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25447 (మంగళగిరి)
90100 67114 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Paramedical - B.Sc. & Diploma కోర్సులు - Anesthesia, Cardiology, Radiology, M.L.T, O.T. Tech, Emergency, BPT, MPT, Forensic. అర్హత:ఇంటర్.(C):9581384578, 9063615623

■ జీవన జ్యోతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ తెనాలి కోర్సులు: GNM (స్టాఫ్ నర్స్) 3సం॥, అర్హత ఇంటర్, కాల పరిమితి–3సం॥, SC, ST, BCలకు స్కాలర్‌షిప్ సౌకర్యం. సంప్ర॥ 9652998050

DISTANCE EDUCATION

■ ఇంటర్ ఫెయిలయ్యారా ! చింతించవద్దు - Join Inter One Sitting. Govt. Recognised Board. Exams : October - 2023. (C) Vijayawada : 91333 40140, 89774 25849

REAL ESTATE

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో DTCP అప్రూవల్ L.P.No: 09/2017/G ఓపెన్ ప్లాట్స్ కలవు. సెంటు 2లక్షలు మాత్రమే, స్పాట్ రిజి. సులభ వాయిదా పద్ధతి కలదు. 8827884789

FLAT FOR SALE

■ గౌతమ్‌నగర్ ఏరియాలో 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. పడమర ముఖం కొత్త డబుల్ బెడ్ రూం ప్లాట్లు కబోర్డ్స్ కలిగి ఉంది. 1కోటి 50లక్షలు, బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. 9398923124

■ గుంటూరు 6/18 బ్రాడీపేటలో శ్రీసాయి అపార్ట్‌మెంట్ నందు 1250 Sft ఉత్తరం ఫేసింగ్ గల 2BHK 3ఏసీలు 4ఫ్యాన్లు, 7లైట్లు,గీజరు అటాచ్మెంట్స్ అన్నిటితో అమ్మకమునకు కలదు. 9848715153 నో బ్రోకర్స్

PLOT FOR SALE

■ అమరావతిరోడ్డు గోరంట్ల, గుంటూరులో ఇన్వెస్ట్‌మెంట్ రీసేల్‌కు అనుకూలంగా అపార్ట్‌మెంట్/విల్లాస్‌కు దగ్గరలో 1400చ॥గ॥లు తూర్పు ఫేస్. మొత్తంగా/ విడివిడిగా కొనే కలదు. రేట్ 16,000 గోరంట్ల విల్లాస్‌కు ప్రక్కన దక్షిణం ఫేస్ 30అడుగుల 177చ॥గ॥ ప్లాట్ కలవు. రేటు 13,000 క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. 9502168948

FOR SALE

■ సిటిస్కాన్ సెంటర్ అమ్మకం: అద్దంకి పట్టణంలో రన్నింగ్‌లో ఉన్న సిటి స్కాన్ సెంటర్ అమ్మబడును. ఫోన్ : 9440220406

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌క్యాష్). సంప్ర ✆ 81818 97978

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర ✆ 945 945 3338

WANTED

■ గుంటూరు, అరండల్‌పేట నందు త్వరలో ప్రారంభం కానున్న "ఫ్యాబ్రిక్ డిజైనర్ షోరూం" నందు కంచిపట్టు శారీస్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్ & మ్యాచింగ్స్, మెన్ షూటింగ్ & షర్టింగ్ విభాగాల యందు అనుభవం కలిగి వాక్ చాతుర్యం గల యువతీ యువకులు కావలెను. టైలర్స్, బిల్లింగ్ ఆపరేటర్, స్టోర్ మేనేజర్, అకౌంటెంట్, హెల్పర్స్, సెక్యూరిటీ, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. నం: 98858 44555

■ Ltd కంపెనీల్లో కం॥ఆపరేటర్స్, టెలికాలర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీసు ఎగ్జిక్యూటివ్స్, మని రికవరీ, ఆఫీసు బాయ్స్, హెల్పర్స్ Q:10th-PG, జీ:10-20వేలు. 7993976590

■ ప్రముఖ షోరూమ్ అరండల్‌పేట గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. 9885088270, 9885435353

■ Experienced Teachers for Maths, Biology(VI-X) P.E.T & ఆయాలు కావలెను. Sri Vidhya High School, NGGO's Colony, Guntur. 9110319031

■ అమరావతిరోడ్డులో త్వరలో ప్రారంభం కానున్న ఓపెన్ ఫ్లాట్స్ కొరకు / ఏజెంట్స్ & రీసెల్లర్స్ కావలెను సంప్ర॥ ✆9502168948

■ గుంటూరు జిల్లా HDFC, ICICI, Axis, Kotak ప్రవేటు బ్యాంకులలో ఉద్యోగ అవకాశములు కలవు.Qul:7th-PG, Age: 50లోపు. Sal: 15000–35000 ✆7386879373

■ గుంటూరులోని ప్రముఖ విద్యాసంస్థ ఆఫీసులో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్, లేడి టెలికాలర్స్ కావలెను. ఎనీ డిగ్రీ, జీతం+ ఇన్సెంటివ్స్. 9581055942, 8555953807

■ రిసెప్షనిస్ట్‌లు కావలెను. అహల్య నర్సింగ్ హోమ్ శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 0863-2225105, 9848590244, 7207143415

■ తెనాలిలోని వైష్ణవి కాలేజీ హాస్టల్‌లో పని చేయుటకు మగ హాస్టల్ ఇంఛార్జ్ కావలెను. హాస్టల్‌లో ఉండవలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి. వైష్ణవి కాలేజ్, స్టేషన్ రోడ్. 9290769284

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పని చేయడానికి అభ్యర్థులు కావలెను. అర్హత: Qul: 10th to P.G, P/T-8000/-, F/T-12,500/- 8500509114

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88654 86421.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్
రూ.475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్స్ ప్రకటనలను చదివి ... పాఠకులకు ... ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయమని ... పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



జననేత
జగనన్నకు
స్వాగత... సుమాంజలులు
YSRCP
మంగళగిరి నియోజకవర్గ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే ఘట్టం
ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ... పేదవాడి ఇంటి కల సాకారం చేయుటకు
50వేల ఇళ్ల నిర్మాణాల శంకుస్థాపనకు కృష్ణాయపాలెం గ్రామానికి విచ్చేయుచున్న
ప్రజాబంధు, మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి స్వాగతం .... సుస్వాగతం
ప్రేమతో
మీ... గంజి చిరంజీవి
ఆప్కో ఛైర్మన్